క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే వీరేశం

మునుకుంట్లలో కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, జనవరి 13 : క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని మునుకుంట్లలో కబడ్డీ, పందనపల్లిలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆటలు ఆడేందుకు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహా, నాయకులు పెద్ది సుక్కయ్య, గడుసు శంకర్‌రెడ్డి, రెడ్డిపల్లి సాగర్, ముక్కాముల శేఖర్, కుంభం అనిల్‌రెడ్డి, గడుసు సుధీర్‌రెడ్డి, మిట్టపల్లి శివశంకర్, గద్దపాటి రాములు, మర్రి రాజు, మాద లింగస్వామి పాల్గొన్నారు.

తుమ్మడ వాసికి ఇన్‌స్పైర్ జాతీయ అవార్డు

మైసూర్ ప్యాలెస్‌లో ఎంపీ వడియార్ జీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కిశోర్ కుమార్

నిడమనూరు, జనవరి 13 : మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన సామాజిక వేత్త పల్లె కిశోర్ కుమార్‌కు జాతీయ ప్రతిభా అవార్డు లభించింది. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న కళాకారులు, సామాజిక వేత్తలకు ఏటా అందజేస్తున్న ప్రతిభా అవార్డుకు జనయేత్రి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తున్న కిశోర్ కుమార్ 2024 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ ప్యాలెస్‌లో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందించారు. కిశోర్ కుమార్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్మూడ్ రిజర్వ్ ఏఎస్ఐగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కాగా ఇన్‌స్పైర్ జాతీయ ప్రతిభా అవార్డు అందుకోవడం పట్ల తుమ్మడం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మెల్విన్ జోన్స్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మిర్యాలగూడ, జనవరి 13 : లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ ఆశయ సాధనకు కృషి చేయాలని లయన్స్ మెయిన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎనగడ్ల లింగయ్య, జూలకంటి మల్లారెడ్డి అన్నారు. మెల్విన్‌జోన్స్ 146వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని రాంగాచార్యులు, రంగనాయమ్మ కంటి ఆసుపత్రిలోని మెల్విన్ జోన్స్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక లేబర్ అడ్డా వద్ద కూలీలకు అల్పాహారం, దుప్పట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాల్లో 14లక్షల సభ్యత్వం కలిగిన లయన్స్‌క్లబ్ దేశంలో 2లక్షల సభ్యత్వాలతో 6వేల క్లబ్‌లతో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బీఎం నాయుడు, కంటి ఆసుపత్రి కార్యదర్శి ముక్క పాటి వెంకటేశ్వర్‌రావు, జె.రాజు, సభ్యులు పాశం రవీందర్‌రెడ్డి, అనంతరెడ్డి, గుండా రామారావు, పాశం మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత భవనాలను కూల్చొద్దని వినతి

సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం మాజీ చైర్మన్లు, సభ్యులు

త్రిపురారం, జనవరి 13 : మండల కేంద్రంలో ఉన్న పీఏసీఎస్ భవనం, గోదాములను కూల్చివేసి నూతన భవనాన్ని నిర్మించాలని పాలకవర్గం చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని సోమవారం సీఈఓకు మాజీ చైర్మన్లు, సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. కమీషన్ కోసం కక్కుర్తి పడి ఉపయోగంలో ఉన్న భవనాలను కూల్చివేయడం సరికాదన్నారు. ఇంతకు ముందు రిపేర్ల కోసమని ఖర్చు చేసిన డబ్బులు వృథా అయ్యాయని, తీర్మాణాన్ని రద్దు చేసుకోవాలని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, అనంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, పోతనబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి మాధవి

మిర్యాలగూడ రూరల్, జనవరి13 : తెలుగింటి సంప్రదాయాలను కాపాడుకోవాలని స్థానిక ఎమ్మెల్యే సతీమణి బత్తుల లమాధవి లక్ష్మారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలం పరిదిలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ముగ్గుల పోటీలకు హాజరై మాట్లాడారు. మహిళలు పేసిన రంగవళ్లులను పరిశీలించిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, గాయం రజిత, వెంకటయ్య, వెంకటమ్మ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎస్ఐ రవి

క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్ఐ ఇరుగు రవి

మునుగోడు, జనవరి 13 : యువత క్రీడల్లో రాణించాలని మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి అన్నారు. మండల పరిధి కల్వకుంట్ల గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిసున్న సంకాంత్రి క్రీడోత్సవాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వల్ల యువకుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్, సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, ప్రజా సంఘాల నాయకులు పగిళ్ల మధు, వరికుప్పల ముత్యాలు, నారబోయిన నరిసింహ, బొందు అంజయ్య, ఐతగోని యాదయ్య, పగిళ్ల పరమేశ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చెక్కులను అందజేస్తున్న కాటం వెంకటేశం

చిట్యాల, జనవరి 13 : మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గోపగోని యాదయ్యకు రూ. 18వేలు, నూతి వెంకన్నకు రూ. 24వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయ్యాయి. చెక్కులను చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం సోమవారం పెద్దకాపర్తిలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలకంఠం లింగస్వామి, ఏర్పుల నర్సింహా, ఓర్సు శ్రీను, కురు యాదయ్య, ఈరటి మహేశ్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ మహా ప్రదన్మన

మర్రిగూడ, జనవరి 13 : లక్షల డప్పులు వేల గొంతుకలతో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ సాంస్కృతిక మహా ప్రదర్శన ఉంటుందని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ముదిగొండ రమేశ్ మాదిగ తెలిపారు. మండలంలోని తమ్మడపల్లిలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో చెప్పారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రదర్శనకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు మహా ప్రదర్శనకు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సాయం

కట్టంగూర్, జనవరి 13 : మండల కేంద్రానికి చెందిన గుండగోని పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు పద్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో యర్కల సత్తయ్య, ఐతగోని రాములు. చెనగోన శ్రీనివాసులు, నర్సింగ్ శ్రీనివాస్, పొలగోని రవికుమార్, నవీన్, సైదులు ఉన్నారు.

ఉత్సాహంగా భోగి వేడుకలు

- భోగి మంటలు వేసిన ప్రజలు
- ముంగిళ్లలో ఆకట్టుకున్న ముగ్గులు
- పతంగుల ఎగురవేసిన చిన్నా పెద్ద
- బోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ప్రముఖులు

రామగిరి/కట్టంగూర్/అడవిదేవులపల్లి/నార్కట్‌పల్లి/కేతేపల్లి/త్రిపురారం/మిర్యాలగూడ టౌన్/చిట్యాల, జనవరి 13 : జిల్లా వ్యాప్తంగా పల్లెల్లో సంక్రాంతి సంబురాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పండుగలో తొలిరోజు భోగిని ప్రజలు సంప్రదాయ బద్ధంగా జరుపుకొన్నారు. తెల్లవారుజామునే ఆయా ప్రాంతాలు, కాలనీల్లో అంతా ఒకచోట చేరి భోగి మంటలు వేసుకొని వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. చిన్న పిల్లలకు భోగి పండ్లు పోశారు. మహిళలు, యువతులు ముంగిళ్లను రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించారు. పలుచోట్ల హరిదాసులు తమ కీర్తనలతో ఇండ్ల ముంగిటకు వచ్చి సంప్రదాయాన్ని కొనసాగించారు. చిన్నా, పెద్ద తేడా పిల్లలు పంతంగులను ఎగురవేయగా గ్రామాలు కళకళలాడుతున్నాయి. పిండి వంట ఘుమఘుమలు, కుటుంబ సభ్యులు, బంధువులతో ప్రతి ఇంట్లో పండుగ శోభ కనపడుతున్నది. పండుగ కోసం వివిధ ప్రాంతాల్లో ఉండే ప్రజలు సొంతూళ్లకు వస్తుండడంతో రహదారులు రద్దీగామారాయి. బస్టాండ్లు కిటకిటలాడాయి. నల్లగొండలోని తన నివాసంలో భోగి వేడుకల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లాలో కేంద్రం కేసరాజుపల్లి, కతాల్‌గూడతోపాలు పలుకాలనీల్లో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జునరెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, నాగులపల్లి శ్యాంసుందర్, శ్రీపాద కృష్ణమాచారి, చింతపల్లి రాజిరెడ్డి, బండ మధుసూదన్‌రెడ్డి, కమ్మంపాటి శేఖర్, సురేశ్‌రెడ్డి, సాయినాథ్ ఆర్కేడ్ అధ్యక్షుడు తుమ్మల గోవింద్‌రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి సాదు కిరణ్‌కుమార్, మందడి మధుసూదన్‌రెడ్డి, గణేశ్, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలో భోగి మంటలు వేస్తున్న ప్రజలు

మన దగ్గర ఉన్న దాంట్లో నలుగురితో పంచుకోవడమే అసలైన సంక్రాంతి
-జిల్లా ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి పండుగ శుభాకాంక్షలు

రామగిరి : రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు లిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా జరుపుకోవాలని కోరారు. మన దగ్గర ఉన్నదాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన సంక్రాంతి అని పేర్కొన్నారు.

ప్రజలు సంతోషాలతో సంక్రాంతి జరుపుకోవాలి : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : ఉమ్మడి జిల్లా ప్రజలకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రజలు సుఖ సంతోషాలు, భోగ భాగ్యాలతో తులతూగాలని పేర్కొన్నారు. గాలిపటాలు ఎగుర వేసే సమయంలో చిన్నారులు, యువకులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

నల్లగొండ బస్టాండ్ నుంచి సొంతూళ్లకు వెళ్తున్న జనం

హాలియాలో భోగి మంటలు

నల్లగొండ ప్రకాశం బజార్‌లో పండుగ కొనుగోళ్ల సందడి

అడవిదేవులపల్లి : భోగి వేడుకలు జరుపుకొంటున్న ప్రజలు

నల్లగొండలో పిల్లలతో కలిసి పతంగులు ఎగురవేస్తున్న పెద్దలు

చిట్యాల : పెద్దకాపర్తిలో భోగి మంటలు

గుర్రంపోడ్ : చిన్నారికి భోగి పండ్లు పోస్తున్న కుటుంబ సభ్యులు

నల్లగొండలో భోగి మంటల చుట్టూ ఆడిపాడుతున్న కాలనీవాసులు

నల్లగొండలో ముగ్గులు వేస్తున్న మహిళలు

మహిళలు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

శాలిగౌరారం, జనవరి 13 : మహిళలు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్-2 కేవీ ప్రసాద్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నకిరేకల్ ఎస్ఎల్ఎన్ స్వామి షాపింగ్ మాల్ సహకారంతో సోమవారం మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు చీరలు అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు సతీశ్, గట్టు శ్యామ్ సుందర్, యర్ర శంభులింగారెడ్డి, చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, మారోజు వెంకటాచారి, దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

నారమ్మ గూడెంలో యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్న దిలీప్ రెడ్డి

నిడమనూరు, జనవరి 13 : మండల పరిధిలోని నారమ్మగూడెం గ్రామానికి చెంది న యువతకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను తిరుమలగిరి సాగర్ మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి సేవా కార్యక్రమాల్లో భాగంగా యువత క్రీడల్లో రాణించేందుకు వీలుగా కిట్లను అందజేశారన్నారు. కార్యక్రమంలో అఖిల్‌రెడ్డి, సాయి మాధవరెడ్డి, రవీందర్‌రెడ్డి, క్రాంతిరెడ్డి, సాయి గణేశ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, కోటిరెడ్డి, మహేశ్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

కేశ్యతండాలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు దస్రూనాయక్

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్

కొండమల్లేపల్లి, జనవరి 13 : గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. మండంలోని కేశ్యతండాలో సోమవారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాయిని శ్రవణ్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు హనుమంతు, రమావత్ రాజు నాయక్, పెద్దిశెట్టి సత్యం, వరికుప్పల పాండు, బోడ గిరి, తిరుపతి, దేవునాయక్, నారాయణ, మల్లేశ్, శ్రీకాంత్, విశాల్, ఈశ్వర్, గణేశ్, రమావత్ లక్ష్మణ్, విశాల్ పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నిడమనూరు, జనవరి 13 : మండల పరిధిలోని సూరేపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు యువకులు నాగార్జున సాగర్‌లో సోమవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కళాశాలలకు వెళ్లేందుకు వీలుగా హాలియా నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని, నిడమనూరు ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరాకు కృషి చేయాలని, సూరేపల్లి నుంచి నేతాపురం వాగుపై వంతెన నిర్మించాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యువ నాయకులు సంకూరి కోటేశ్వర్‌రావు, వెంకటనారాయణ, రవి, లక్ష్మణ్ ఉన్నారు.

సత్తిరెడ్డికి పలువురి నివాళి

త్రిపురారం, జనవరి 13 : త్రిపురారం గ్రామ పంచాయతీ వాటర్ ఆపరేటర్ పొడుదుల సత్తిరెడ్డి ఆదివారం మృతిచెందడంతో ఎంపీడీఓ కునిరెడ్డి విజయకుమారి గ్రామానికి వచ్చి నివాళులర్పించారు. ఆమెతోపాటు బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ముడిమల్ల బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, చిలుమల శ్రీను, పోత నబోయిన శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు .

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

నీలగిరి, జనవరి 13: బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం నల్లగొండ పట్టణంలో జరిగింది. నల్లగొండకు చెందిన గుణగంటి ప్రవీణ్ (23) తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌పై బీటీఎస్ నుంచి వీటీకాలనీలో మేనమామ ఇంటికి వచ్చి తిరిగి వెళ్తుండగా అదుపుతప్పి చెట్టుకు ఢీకొని కింద పడ్డాడు. తల పగిలి అక్కడికక్కడే చనిపోయాడు. మృతుని తండ్రి గుణగంటి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు టూటౌన్ ఎస్ఐ ఆర్ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

దగ్గమైన గడ్డివామును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), జనవరి 13 : మండలంలోని రాజవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త సొడబోయిన శ్రీనివాస్‌కు చెందిన రూ.లక్ష విలువ గల గడ్డివాము సోమవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి శ్రీనివాస్‌ను, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బివి.రమణరాజు, మండల ప్రధాన కార్యదర్శి నాగెండ్ల వెంకట్‌రెడ్డి, తెరా రాఘవరెడ్డి, చుక్క లచ్చయ్య, పుల్లం రాజు, నరసరాజు, చింతకాయల నరసింహ, గురవయ్య, ఇసుకమల్లి, గడ్డమీది నాగార్జున, లింగాల శంకర్, పోలెపల్లి అంజి తదితరులు ఉన్నారు.

బచ్చు నర్సమ్మకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

కొత్తపేటలో బచ్చు నర్సమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, జనవరి 13 : మండల పరిధిలోని కొత్తపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ బచ్చు జానకీరాములు తల్లి బచ్చు నర్సమ్మ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం నర్సమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. అనంతరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వూర యాదగిరి సోదరి ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను చిరుమర్తి పరామర్శించారు. ఆయన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.ప్రదీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బి.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బంటు మహేందర్, డి.సునీత, ఆర్.సైదులుగౌడ్, వి.యాదగిరి, డి.సుధాకర్, డి.లింగయ్య తదితరులు ఉన్నారు.

లావూడి తండా ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

మిర్యాలగూడ రూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న లావూడితండాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు

మిర్యాలగూడ రూరల్, జనవరి13 : రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారంతా సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామానికి తరలివచ్చి సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండల పరిధిలోని లావూడితండా గ్రామానికి చెందిన 105 మంది ఉద్యోగులు రాష్ట్రంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్నారు. తమ సొంత ఊళ్లో , తమ తల్లిదండ్రుల వద్ద సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకోవాలని వచ్చారు. మండల పరిధి శ్రీనివాస్‌నగర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తండాలో సుమారు 30 మంది ప్రభుత్వ వైద్యులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్య, పలు శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. చిన్ననాటి స్మృతులు, ఆత్మీయ పలుకరింపులతో ఉద్యోగులు సరదాగా గడిపారు. అనంతరం గతంలో తమ తండాలో చేపట్టి పలు అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లావూడి జనార్దన్ , ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి, బాలాజీ, విజయకాంత్, చందు ,లింరాజ్‌చౌహాన్, గోవిందు, సైదానాయక్, నాగేందర్, రాజా, భగవాన్, భూపతి, చీను పాల్గొన్నారు.

ఎయిర్‌టెల్ టవర్స్ ఆర్ఆర్‌యూ పరికరాల దొంగ అరెస్ట్

వివరాలు తెలుపుతున్న ఎస్ఐ లోకేశ్

మిర్యాలగూడ రూరల్, జనవరి 13 : ఎయిర్‌టెల్ టవర్స్‌కు చెందిన ఆర్ఆర్‌యూ(రేడియో రిమోట్ యూనిట్) పరికరాలను చోరీ చేసిన దొంగను రూరల్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ పిల్లి లోకేశ్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విలేకరులో వివరాలు తెలిపారు. ఈ నెల 4న మండల పరిధిలోని ఐలాపురం శివారులో ఎయిర్‌టెల్ టవర్ నుంచి ఆర్ఆర్‌యూ పరికరాన్ని దొంగిలించినట్లు సెక్యూరిటీ గార్డు ఎండీ యాకూబ్ పాషా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సోమవారం కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై వెంటాద్రిపాలెం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండలం పరిధి ధీరావత్ తండాకు చెందిన ధీరావత్ నవీన్(పాత నేరస్తుడు) బైకుపై వెళ్తుండగా పట్టుకొని విచారించగా నేరాలను అంగీకరించాడు. ఐలాపురం, శ్రీనివాస్‌నగర్, నందిపహాడ్ శివార్లలో ఎయిర్‌టెల్ టవర్స్ నుంచి ఆర్ఆర్‌యూ పరికరాలను తనతోపాటు పెన్‌పహాడ్ మండలం ధర్మపురం తండాకు చెందిన లకావత్ వెంకన్నతో కలిసి చోరీ చేసినట్లు తెలిపారు. దొంగిలించిన రూ.2.50లక్షల విలువైన ఆర్ఆర్‌యూ రెండు పరికరాలను శ్రీవాస్‌నగర్ సమీపంలో దాచారు. నిందితుడు రమేశ్ నుంచి రెండు ఆర్ఆర్‌యూ పరికరాలు, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. రమేశ్‌ను మిర్యాలగూడ న్యాయస్థానంలో హాజరు పరిచామని, మరో నిందితుడు వెంకన్న పరారీలో ఉన్నాడు. సమావేశంలో అదనపు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

దుప్పట్ల పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న రవీందర్

చిట్యాల, జనవరి 13 : మండలంలోని తాళ్లవెల్లంలలో వృద్ధులకు ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత దృష్ట్యా దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ఎంపీటీసీ వడ్డపల్లి లక్ష్మయ్య, చికిలం మెట్ల సైదులు, ఏరుకొండ నర్సింహ, గట్టోజు గిరి, పామనగుండ్ల బుచ్చిరాములు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

మాడ్గులపల్లి, జనవరి 13 : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఊర ఎల్లయ్య, యాదయ్యలు గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పుల్లెంల శ్రీకర్, మల్లా రెడ్డి, రవి, ముత్తారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు, అరుణ్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో...

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

చిట్యాల, జనవరి 13 : క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని సీపీఎం జిల్లా కమిటీ